మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట





# పోలింగ్ @ 78.41శాతం

- అత్యధికం దేవరకద్ర.. అత్యల్పం మహబూబ్‌నగర్ కార్పొరేషన్
- ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు
- రేపు తేలనున్న భవితవ్యం
- చైర్మన్, మేయర్ పీఠంపై సర్వత్రా ఉత్కంఠ స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భారీ భద్రత

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 18 మున్సిపాలిటీలతో పాటు మహబూబ్‌నగర్ కార్పొరేషన్ లో ఎన్నికలు సజావుగా జరిగాయి. మూడు ప్రధాన పార్టీల మధ్య నువ్వా నేనా అంటూ ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో ఎవరు విజేతలు రేపు భవితవ్యం తేలనుంది. ఉమ్మడి జిల్లాలో సగటున 78.41శాతం పోలింగ్ నమోదు అయింది. అత్యధిక అత్యల్ప శాతం పోలింగ్ మహబూబ్నగర్ జిల్లాలోని నమోదు కాగా దేవరకద్రలో అత్యధికంగా 85.51 శాతం పోలింగ్ తో ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక పోలింగ్ రికార్డు అయింది. అత్యల్పంగా మహబూబ్‌నగర్ కార్పొరేషన్లో 67.73 శాతం నమోదు కావడం గమనార్హం.

**అత్యధికం..అత్యల్పం..**

ఉమ్మడి జిల్లాలో 9మున్సిపాలిటీలో 80శాతం కు పైగా పోలింగ్ నమోదైనట్లు అధికారిక లెక్కల ద్వారా తెలుస్తున్నది. ఉదయం నుంచి కాస్త మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం 12 గంటల తర్వాత వేగవంతం అయింది. అత్యధికంగా దేవరకద్ర మున్సిపాలిటీలో 85.51 శాతం పోలింగ్ నమోదు కాగా, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ లో 67.73 శాతం నమోదు కావడం గమనార్హం. చైర్మన్లుగా ఎవరు ఎన్నికవుతారు, కౌన్సిలర్ గా కార్పొరేటర్‌గా ఎవరు ఎన్నికవుతారు తెలియాలంటే మరో 24 గంటలు వేచి ఉండాల్సిందే.

| మున్సిపాలిటీ | పోలింగ్ % |
|---|---|
| మహబూబ్‌నగర్ | 67.73 |
| దేవరకద్ర | 85.51 |
| భూత్పూర్ | 84.58 |
| వనపర్తి | 71.51 |
| కొత్తకోట | 78.71 |
| పెబ్బేరు | 83.11 |
| అమరచింత | 83.58 |
| ఆత్మకూరు | 77.36 |
| గద్వాల | 74.57 |
| అయిజ | 84.69 |
| అలంపూర్ | 81.18 |
| వడ్డేపల్లి | 84.26 |
| నాగర్‌కర్నూల్ | 73.98 |
| కొల్లాపూర్ | 80.10 |
| కల్వకుర్తి | 80.80 |
| నారాయణపేట | 74.18 |
| మక్తల్ | 70.20 |
| కోస్గి | 74.83 |
| మద్దూరు | 79.00 |



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు



కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఎస్పీ జానకి

### కౌంటింగ్ పూర్తయ్యే వరకు అమలులోనే ఎన్నికల నియమావళి

**ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**ఎన్నికల సామగ్రి రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత**

**మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి వెల్లడి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, భూత్పూర్ మునిసిపాలిటీ, దేవరకద్ర మునిసిపాలిటీలలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసు యంత్రాంగం సమర్థవంతమైన భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ డి.జానకి పర్యవేక్షణలో ముందస్తు ప్రణాళికతో సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాల మోహరింపు, ఫ్లాగ్ మార్చ్‌లు, మొబైల్ పట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి చర్యలు చేపట్టడం ద్వారా ఎన్నికలు నిర్భయ వాతావరణంలో నిర్వహించబడ్డాయి. అలాగే పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్లను -మిగతా4లో..

### ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ డీకే అరుణ

మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోనీ 22వ డివిజన్‌లో ఎంపీ డీకే అరుణ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీ ప్రతిభ కాలేజ్‌లోని 98 పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. ఈ సందర్భంగా పోలింగ్‌స్టేషన్ వద్ద ఎదురుపడిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా పలకరించారు. ఆమె వెంట మహబూబ్‌నగర్ జిల్లాఅధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి, బిగ్ నెంబర్ నవీన్‌రెడ్డి ఉన్నారు.



ఓటుహక్కును వినియోగించుకున్న ఎంపీ డీకే అరుణ



మంత్రి వాకిటి శ్రీహరి కుటుంబసభ్యులు



ఎమ్మెల్యే యెన్నం దంపతులు



మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## మహాదేవప్ప కుటుంబాన్ని ఆదుకుంటాం

**మృతుడి భార్య సత్యమ్మను పరామర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**మృతుడి భార్యకు రూ.10 లక్షల చెక్కు అందజేత**

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ అభ్యర్థిగా 6వ వార్డు నుండి పోటీ చేసి బెదిరింపులకు గురై ఆత్మహత్య చేసుకున్న మహదేవప్ప కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు పార్లమెంటు సభ్యులు డికె.అరుణ కూడా వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ పక్షాన రూ. 10 లక్షల చెక్కును మృతుడి భార్య సత్యమ్మకు కేంద్ర మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నుండి పోటీ చేసిన ఎరుకలి మహాదేవప్ప ఆత్మహత్యకు పాల్పడడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. పార్లమెంటు సమావేశంలో -మిగతా4లో..

## ట్రాక్టర్-ఆటో ఢీ... ఇద్దరు శివ స్వాములు మృతి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** శివ మాలలు ధరించి నియమ నిష్టలతో నిత్య పూజలతో ఇరు ముడులతో ఆటోలో శ్రీశైలం బయలుదేరిన స్వాములకు ట్రాక్టర్‌వారి పాలిట యమపాశమై ఇద్దరు స్వాములు మృతి చెందిన ఘటన మండలంలోని కొట్ర చౌరస్తా సమీపంలోని కల్వకుర్తి-హైదరాబాద్ ప్రధాన రహదారిపై జరిగినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... వనపర్తి జిల్లా పానగల్ మండలం కేతావత్ సురేష్, వికారాబాద్ జిల్లా బొమ్మరాసిపేట మండలానికి చెందిన సత్యనారాయణ ఇద్దరు కలిసి ఆటోలో శ్రీశైలానికి వెళ్తుండగా కోట్ర చౌరస్తా సమీపంలోని కల్వకుర్తి రోడ్డులో మండలంలోని కోట్ర గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఆటోని ఢీకొనడంతో ఇద్దరు శివ స్వాములు మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని ఎస్సై తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ పేర్కొన్నారు.



మృతి చెందిన శివస్వామి

## ఓటు వేయడానికి వెళ్లితే ఇంట్లో చోరీ

**రెండు లక్షల నగదు, రెండు తులాల బంగారు ఆభరణాలు అపహరణ**

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ ఎన్నికల వేళ ఓటు వేయడానికి వెళ్లిన సమయంలో తలుపు తాళం విరగొట్టి రెండు లక్షల నగదు రెండు తులాల బంగారు ఆభరణాలు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. మక్తల్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో శబరి కాలనీలో మధ్యాహ్న సమయంలో కుటుంబీకులు ఓటు వేయడానికి వెళ్ళగా అదే సమయంలో దొంగతనం జరిగింది. స్థానిక మక్తల్ పట్టణానికి చెందిన విజయ భాస్కర్ రెడ్డి దంపతులు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో కిరాయికి ఉంటున్నారు. స్థానిక బజాజ్ షోరూం తాత్కాలిక ఉద్యోగం చేస్తున్నాడు. గత రెండు రోజులుగా షో రూమ్‌లో వసూలైన నగదును ఇంట్లో బీరువాలో ఉంచగా వాటితో పాటు చెవి పోగులు, కమ్మలు, ఉంగరం ఆభరణాలు బీరువా ఉంచామని బీరువా తలుపులు విరగొట్టి కట్టుబట్టలు చిందరవందరగా క్రిందపడేసి వెళ్లారని చెప్పారు. ఓటు వేసి వచ్చేసరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసి ఉంటారని బీరువా తలుపులు తెరిచి ఉండగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఈ సంఘటన పై మక్తల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకొని ఇంటి పరిసరాలను పరిశీలిస్తున్నారు.



పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

## సూచనలు చేస్తూ.. కేంద్రాలను పర్యవేక్షిస్తూ

**మహబూబ్‌నగర్ జిల్లాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ విజయేంద్ర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ఓవైపు ఎన్నికల వెబ్ కాస్టింగ్ పర్యవేక్షిస్తూ, మరోవైపు ప్రత్యక్షంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి అధికారులకు సూచనలు చేస్తూ కలెక్టర్ విజయేంద్ర మున్సిపల్ ఎన్నికలను సరళిని పరిశీలించారు. 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మహబూబ్ కార్పొరేషన్, దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో పలుపోలింగ్ స్టేషన్‌లు జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం సందర్శించారు. మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలో డివిజన్ నెంబర్ 19, ప్రాథమిక పాఠశాల తిమ్మసానిపల్లి, డివిజన్ నెంబర్ 7లో యూనివర్సల్ స్కూల్, శ్రీరామ కృష్ణ కాలనీ, డివిజన్ నెంబర్ 6 ప్రాథమిక -మిగతా4లో..



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

## ఎన్నికలవరకే రాజకీయం

**తరువాత అంతా అన్నదమ్ముల్లా కలిసి ఉండాలి**

**ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** రాజకీయాలు చేయడం ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవడం కేవలం ఎన్నికల వరకే ఉండాలని, ఎన్నికల అనంతరం అందరం అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అయన సతీమణి యెన్నం ప్రసన్నతో కలిసి నగరంలోని పద్మావతి కాలనీలో ఉన్న ప్రతిభా జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెం. 96లో ఉదయం 10:40 గంటలకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందిన తరువాత జరుగుతున్న మొట్టమొదటి ఎన్నికలు కావున, మనకు ఏ నాయకుడి వలన అభివృద్ధి పనులు జరుగుతాయో గమనించి, ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు. ఎన్నికలు -మిగతా4లో..

## ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ

**గద్వాల ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జోగులాంబ గద్వాల జిల్లాలోనీ నాలుగు మున్సిపాలిటీలలో ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గద్వాల పురపాలిక పరిధిలోని దౌదర్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఐజ జెడ్పిహెచ్ఎస్‌లో, పర్దిపురం అంగన్వాడి భవనంలో, శాంతినగర్ జెడ్పిహెచ్ఎస్‌లో, అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బంది, ఓటర్లు సెల్ ఫోన్స్ ఎట్టి పరిస్థితుల్లో తీసుకురాకూడదని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్యను సరిచూసుకొని ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఓటర్లకు బ్యాలెట్ పేపర్లు ఇచ్చిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లో వేసేంత వరకు ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఆయా వార్డుల పరిధిలోని మొత్తం ఓటర్ల సంఖ్య తెలుసుకునీ పలువురు ఓటర్లతో మాట్లాడారు. ఆయా పోలింగ్ కేంద్రాల వెలుపల అతికించిన పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి గుర్తుల వివరాలను పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత సమయం ప్రకారం జరిగిన ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు టీ పోల్ యాప్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సాయంత్రం ఐదు గంటల లోపల పోలింగ్ కేంద్రాల్లోని క్యూలో నిలుచున్న వారందరికీ ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఐజ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, వడ్డేపల్లి ప్రభుత్వ -మిగతా4లో..



ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాస రావు

## ముగిసిన 5 మున్సిపాలిటీలకు ఎన్నికలు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**పోలైన ఓట్లను స్ట్రాంగ్ రూములకు తరలిస్తున్న అధికారులు**

**వనపర్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత 5 మున్సిపాలిటీలకు బుధవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత 5 మున్సిపాలిటీల్లో మొత్తం కలిపి 88, 738ఓట్లు పోల్‌కాగా, 75.56వోటింగ్ పర్సంటేజీ నమోదయిందని కలెక్టర్ తెలిపారు. కాగా, మున్సిపాలిటీ వారీగా చూసుకుంటే వనపర్తిలో 45,904ఓట్లు పోల్‌కాగా 71.51 , కొత్తకోటలో 14,319, ఓట్లు పోల్ కాగా 78.71 పెబ్బేరులో 11,912 ఓట్లు పోల్ కాగా 83.11, ఆత్మకూరులో 8958 ఓట్లు పోల్ కాగా 7736, అమరచింత 7645 ఓట్లు పోల్ కాగా 83.58 నమోదైనట్లు తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయి సాయంత్రం 5.00 గంట వరకు జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ తీరును కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, సాధారణ ఎన్నికల పరిశీలకులు లక్ష్మీబాయి, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ తో కలిసి పర్యవేక్షించారు. అంతకుముందు కలెక్టర్ పోలింగ్ ప్రారంభమైన వెంటనే వనపర్తి మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డు మర్రికుంట పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రానికి చేరుకొని వరుసలో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా, కలెక్టర్ వనపర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 23,15వ వార్డు, హరిజనవాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 19, 21వ వార్డులోని పోలింగ్ కేంద్రాలని సందర్శించి సరళిని పరిశీలించారు. మర్రికుంట మోడల్ పోలింగ్ కేంద్రం వద్ద మీడియాతో మాట్లాడిన కలెక్టర్ ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. పోలింగ్ నేపథ్యంలో పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన శాంతిభద్రతలు అమలు చేసినట్టు తెలిపారు. పోలైన ఓట్లను పకడ్బందీ పోలీసు బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూములకు తరలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



పోలింగ్ బూతును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## జిల్లాల్లో పోలింగ్ 77.64శాతం నమోదు

- పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ పనితీరు పరిశీలన
- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు
- నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ తెలిపారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి అదనపు కలెక్టర్ దేవ సహాయంలతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీల్లో పరిధిలోనూ ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మూడు మున్సిపాలిటీల 65 వార్డులకు జరిగిన ఎన్నికలకు 131 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్ణీత సమయం అయినా సాయంత్రం 5 గంటకు పోలింగ్ ముగిసినప్పటికీ, అప్పటికే లైన్లో ఉన్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ నెల 13న ఉదయం 8.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియ మొత్తం శాంతియుతంగా ముగిసేలా జిల్లా యంత్రాంగం ముందస్తుగా సమన్వయంతో చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. అలాగే ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గొడవలు, అపోహాలు తలెత్తకుండా పోలీసు, రెవెన్యూ అధికారులతో కలిసి తగిన భద్రతా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ శాతం 77.64, శాతం నమోదు.3 మున్సిపాలిటీల్లో 40028 పురుషులకు గాను 31046 మంది పురుషులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 40728 మంది మహిళా ఓటర్లకు గాను 31657 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకోగా, మొత్తం 80757 మంది ఓటర్లకు గాను, 62703మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## క్రీడాకారుడ్ని అభినందించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** దేవుల తండా గ్రామానికి చెందిన సభావత్ బాబు నాయక్ అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ కు ఎంపికైన క్రీడాకారుని టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేకంగా అభినందించి ఆర్థిక సాయం అందజేశారు. నల్లమల ప్రాంతం నుంచి అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ కు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని, నల్లమల్లకు వన్నెతెచ్చిన క్రీడాకారుడు విజయం సాధించి నల్లమలకు మరింత గుర్తింపు తీసుకొని రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 13 నుంచి ఇండోనేషియాలో జరిగే బాల్ బ్యాడ్మింటన్‌లో భారత్ తరఫున తలపడనున్నారు. నిరుపేద కుటుంబానికి క్రీడాకారుడు నల్లమల్ల ప్రాంతం నుంచి ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని, విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అభినందించిన వారిలో టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ,పదర మాజీ జడ్పీటీసీ రాంబాబు నాయక్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాబు నాయక్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

## వెల్టూర్‌లో పారిశుద్ధ్య పనులు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూర్ గ్రామంలో రెండో వార్డులో ఉన్న మజీద్ సమీపంలో ఉన్న ముళ్ళ కంచ , చెత్త చెదారంను గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్, ఉప సర్పంచ్ ఉప్పరి మల్లయ్య, వార్డు సభ్యురాలు గుద్ద టి పార్వతమ్మల ఆధ్వర్యంలో బుధవారం జెసిపి యంత్రంతో తొలగింపు కార్యక్రమం చేపట్టారు. గతంలో ప్రత్యేక అధికారుల పాలనలో పట్టించుకోకపోవడంతో మజీద్ సమీపంలో వేపుగా పెరిగిన చెట్లు, ముళ్ళ కంచ, చెత్త చెదారంను తొలగించారు. రంజాన్ పర్వదినం సమయం సమీపిస్తుండడంతో స్థానిక సర్పంచ్ మజీదు పరిసర ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం పట్ల కాలనీవాసులు, మైనార్టీ సోదరులు ప్రత్యేకంగా అభినందించారు. వారితోపాటు మైనార్టీ సోదరుడు పారిశుద్ధ్య పనుల వద్ద దగ్గర ఉండి పరిశుభ్రత చేయిస్తున్నారు.



వెల్టూర్ మజీద్ సమీపంలో పారిశుద్ధ్య పనులు

## మున్సిపల్ అభ్యర్థుల భవితవ్యం..బాక్సుల్లో భద్రం

**- గెలుపుపై ఎవరి ధీమా వారిదే.. -రేపు మధ్యాహ్నం కల్లా ఫలితాలు**

**భూత్పూర్,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** గడిచిన వారం,పదిరోజులుగా నిద్రాహారాలు మాని,రేయింబవళ్ల శ్రమించి ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకుని ఎన్నికల్లో తమ భవితవ్యాన్ని పరీక్షించుకునేందుకు ఆహర్నిశలు శ్రమించిన అభ్యర్థుల భవితవ్యం బాక్సుల్లో భద్రంగా ఉంది.ఎన్నో రోడ్‌షోలు, బల ప్రదర్శనలు,ప్రచారాలు,ఇంటింటి ప్రచారాలు నిర్వహించిన ఆయా పార్టీల అభ్యర్థులు బుధవారం పోలింగ్‌తో కొంత ఊపిరి పీల్చుకున్నారు.వారం రోజులుగా ఓటరుదేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు నానా తంటాలు పడ్డారు.భూత్పూర్ మున్సిపాలిటీలోని పదివార్డులలో దాదాపు 40మంది అభ్యర్థులు ఎన్నికబరిలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పోటీలో ఉండి కష్టపడ్డారు.వీరి భవితవ్యం రేపు(శుక్రవారం)మధ్యాహ్నంకల్లా తేలనుంది.ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు గత వారం రోజులుగా పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించి, విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లి,మద్యంను ఏరులా పారించి,చీర సారెలు నజరానాలు సమర్పించిన గెలుస్తామన్న ధీమాతో అభ్యర్థులు బుధవారం నాటి పోలింగ్‌తో ఊపిరి పీల్చుకుని,శుక్రవారం నాటి ఎన్నికల ఫలితాల కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

## పూత దశలో కాంప్లెక్స్ ఎరువులు వాడాలి

**మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్**

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మండలంలోని రైతులు యాసంగి సీజన్ లో మొక్క జొన్న సాగు చేసుకున్న రైతులు పూత దశలో ఉన్న మొక్క జొన్న పంటకు యూరియాను వాడకుండా పోటాషియం, కాంప్లెక్స్ ఎరువులు వాడాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్ వివరించారు. కాంప్లెక్స్ ఎరువులు 151515,143514,2020013,191919 ఎరువులు మాత్రమే వాడాలని ఎఓ రమేష్ కోరారు. ప్రస్తుతం మొక్కజొన్న ఉన్న సమయంలో యూరియా వాడడం వల్ల దిగుబడి రాదని, కాంప్లెక్స్ ఎరువులు వాడడం వల్ల మొక్కజొన్న గింజ పెరిగి తూకం రావడానికి అవకాశం ఉంటుందని, రైతులకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. మండలంలో మొక్కజొన్న సాగు చేసుకున్న రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని, యూరియా వాడకం వల్ల ఉపయోగం ఉండదని ఏవో రైతులకు వివరించారు.

## నేడు అచ్చంపేటకు మంత్రి రాక

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధిశాఖ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేడు గురువారం అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించడానికి ముఖ్య అతిథి గా హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి తో పాటు టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణలు హాజరవుతున్నారని, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నట్లు వారు పేర్కొన్నారు. అచ్చంపేట పట్టణంలో వైయస్సార్ పార్క్ నిర్మాణ పనుల, రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియం, మల్టీపర్పస్ ఆల్ భవన మిగులు పనుల నిర్మాణం కోసం, శనగకుంట పునఃద్ధరణ, అభివృద్ధి పనులకు,సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనం మంత్రి , ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

**పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**గండీడ్ ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ;** ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం లాంటిదని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. గండీడ్ గ్రామానికి చెందిన కోస్గి వెంకటమ్మ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 1,20,000 రూపాయల చెక్కును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ప్రైవేటు ఆస్పత్రులలో వైద్యం చేయించుకుంటున్న పేదలు అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం అన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు నరసింహ రావు,గండీడ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భగవంతు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మక్సుద్ అలీ, ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య, నాగరాజు,జగన్ గౌడ్, బాబ్రీ వెంకటేష్,కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ ఫండ్ అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

## శివ స్వాములకు అన్న ప్రసాద పంపిణీ

**బిజినేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** శ్రీశైలం మహా క్షేత్రానికి పాదయాత్రగా వెళుతున్న శివ స్వాములు భక్తులకు మంగనూరు గ్రామ శివారులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నప్రసాద పంపిణీ కొనసాగుతుంది. శివదీక్ష పరుడు పుట్ట బాలరాజ్ మాధవి దంపతులు,పిట్టల భీమయ్య మనమ్మ దంపతులు,షాగల అశోక్ మాట్లాడుతూ గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న అన్న ప్రసాద పంపిణీ నేటితో ముంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామస్తులకు దాతలకు పరమ శివుడు యొక్క కృపా కటాక్షాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో షాగల యాదయ్య,కురుమూర్తి, నిరంజన్,మావిళ్ళ శివ, కుమ్మరి తిరుమల్,2023,24 మంగనూరు పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు,వివిధ ప్రాంతాల నుండి శ్రీశైలం చేరుతున్న స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



శివ స్వాములకు అన్నదానం చేస్తున్న దృశ్యం

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

**దేవరకద్ర, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విజయేంద్ర బోయి దేవరకద్ర మున్సిపాలిటీలోని జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల (బాలికల) లోని పోలింగ్ స్టేషన్ లో ఓటింగ్ సరళిని బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 05 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో 100 మీటర్ల పరిధిలో వాహనాలను, మొబైల్ ఫోన్‌లను, అనుమతించకూడదని, వృద్ధులకు వికలాంగులకు వీల్ చైల్ ద్వారా లోపలకి తీసుకురావాలని పోలీస్ అధికారులకు సూచించారు. 144 సెక్షన్ ను కఠినంగా అమలు చేసి, గట్టి బందోబస్తు నిర్వహించాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఎస్పీ జానకి, దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ దీపికా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఈవో సీతానాయక్, దేవరకద్ర ఎస్సై నాగన్న, డి.ఎస్.పి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్



ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జిఎంఆర్

### పోలింగ్ సరళిని తెలుసుకున్న ఎమ్మెల్యే...

**దేవరకద్ర, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీలోని గోపులాపూర్, మినుగోన్ పల్లి, చౌదర్పల్లి, దేవరకద్ర మున్సిపల్ కేంద్రాలను సందర్శించారు. అక్కడున్న కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి, పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడారు. ఓటర్లు ఎమ్మెల్యేతో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, లక్ష్మీకాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, కోన రాజశేఖర్, ఫరూఖ్ అలీ, ఇనాయత్ అలీ, కొండా శ్రీనివాస్ రెడ్డి, కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి కోసం ప్రతి ఓటు విలువైనదే

**నారాయణ పేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** నారాయణపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ అధ్యక్షుడు శివ కుమార్ రెడ్డి 5వ వార్డులోని ప్రభుత్వ ఉన్నత మార్కెట్ లైన్ పాఠశాల వద్ద తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అభివృద్ధి, పారదర్శక పాలన కోసమే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో చైర్మన్ సీటు కాంగ్రెస్ పార్టీ సొంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో నారాయణపేట పట్టణాన్ని రూ.200 కోట్లతో సమగ్రంగా అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం కాంగ్రెస్ పార్టీలోనే ఉందని, ప్రజలు అభివృద్ధి పక్షాన ఓటు వేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, నారాయణపేటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.



ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ అధ్యక్షుడు శివ కుమార్ రెడ్డి, కుటుబ సభ్యులు

### ఆత్మకూరులో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**ఆత్మకూర్ ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని 20 పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలను వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి బుధవారం రోజు పర్యవేక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు సమకూర్చాల్సిన కనీస సౌకర్యాలను పోలీసు పటిష్ట బందోబస్తు చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కొనసాగిస్తున్న అధికారులు ఇలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా వివరించాలని ఎస్పి ఆదేశించారు. పట్టణంలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఓటర్లతో నేరుగా మాట్లాడే పలి విషయాలను ఎస్పీ తెలుసుకున్నారు. ఓటింగ్ ప్రశాంతంగా నిర్వహించడమే కాకుండా కౌంటింగ్ పూర్తయ్యే వరకు పోలీసు భద్రత ఏర్పాటు చేయడమే కాకుండా ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లుగా ఎస్పిఐ వివరించారు. జిల్లా ఎస్పీ వెంబడి వనపర్తి డి సి ఆర్ బి డి ఎస్ పి బాలాజీ ఆత్మకూరు సిఐ శివకుమార్ అమరచింత, ఆత్మకూర్, మదనాపూర్ సబ్ ఇన్స్పెక్టర్లు పలువురు పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.



పోలీస్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

### దేవరకద్ర మున్సిపాలిటీలో..

**దేవరకద్ర ,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** దేవరకద్ర మున్సిపాలిటీలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు ముగిసాయి.18 ఏళ్ల యువత నుంచి పండు ముదుసలి వరకు అందరూ ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 12 వార్డులలో 10,070 మంది అభ్యర్థులు. పురుషులు 4909 మంది, మహిళలు 5161. ఇందులో ఓటు వేసిన వారు పురుషులు 4253, మహిళలు 4358. మొత్తం పోలింగ్ శాతం 85.51 గా నమోదయిందని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు తెలిపారు. అనంతరం దేవరకద్ర మున్సిపల్ ఎన్నికలకు సహకరించిన అధికారులకు,పోలీస్ సిబ్బందికి,ప్రజలకు, నాయకులకు,ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### మక్తల్‌లో ఓటు వేసిన మంత్రి, మాజీ ఎమ్మెల్యే

**ఆత్మహత్య నేపథ్యంలో పోలీసుల భారీ బందోబస్తు**

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపల్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 16 వార్డులు ఉండగా 15 వార్డులకు బుధవారం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో 7.20శాతం ఓటింగ్ నమోదయింది. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వారి ఓటు హక్కును కుటుంబ సమేతంగా మక్తల్ లో వినియోగించుకున్నారు. ఈనెల 13న ఓట్లను లెక్కించాల్సి ఉండగా, 16వ వార్డు ఎన్నిక వాయిదా వేయడంతో రిజల్ట్ కోసం మరో తేదీని వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. త్వరలోనే 16వ వార్డుకు నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించిన తర్వాత అభ్యర్థుల భవితవ్యం తేలాల్సి ఉంది. ఎన్నికల బరిలో ఉన్న మహాదేవప్ప ఆత్మహత్య నేపథ్యంలో ఎన్నికల కేంద్రాల వద్ద పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంది. అయినా ప్రజలు బాయ్స్ హై స్కూల్ పోలింగ్ కేంద్రం వద్దకు చొచ్చుకు రావడంతో పోలీసులు స్వల్ప లాఠీఛార్జితో పరిస్థితిని గాడిలో పెట్టారు. ఏది ఏమైనా మున్సిపల్ పీఠం కోసం ప్రధాన పార్టీలు గట్టి పోటీని ఇస్తున్నాయి. రెండు పార్టీలు కలిస్తే గాని మున్సిపల్ పీఠం దక్కే అవకాశం లేదని చర్చ జరుగుతుంది. 16వ వార్డు ఎన్నిక ప్రత్యేకంగా నిర్వహించడంతో ప్రధాన పార్టీలు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టే అవకాశం ఉన్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు.



ఓటు హక్కు వినియోగించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులు

**సంతోషంగా ఉంది..**

మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కు 16వ వార్డులో వినియోగించుకు న్నందుకు సంతోషంగా ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత కీలకం. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అవినీతిపరులకు కాకుండా వార్డు అభివృద్ధికి పాటుపడే వ్యక్తికి ఓటు వేశాను.



జి. రాధిక, మక్తల్

**విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్,**

## క్రమశిక్షణ, జీవనశైలిని అలవర్చుకోవాలి

**మోటివేషనల్ స్పీకర్ హనుమంత్ రెడ్డి**

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, కమ్యూనికేషన్, స్కిల్స్, క్రమశిక్షణ, జీవనశైలిని అలవర్చుకోవాలని అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన నిపుణులు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ హనుమంత్ రెడ్డి విద్యార్థులకు దిశా నిర్దేశంపై అవగాహన కల్పించారు. బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన సెమినార్ లో ఆయన పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏ విషయంలోనైనా తక్కువ కాదని, సరైన లక్ష్యం, కఠోర శ్రమ ఉంటే మీరు ప్రపంచ వేదికలపై ఉన్నత స్థానాల్లో రాణించవచ్చున్నారు. ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం విద్యార్థుల్లో కొంత ఉత్సాహం నింపింది. అనంతరం ఆ పాఠశాల రాజన్న ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల మోటివేషన్ కార్యక్రమంలో అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన నిపుణులు, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ హనుమంత్ రెడ్డి తో పాటు జిల్లా గెజిటెడ్ హెచ్ ఎం ల సంఘం అధ్యక్షుడు, కాంప్లెక్స్ హెచ్‌ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు నీలం శ్రీధర్, పోకల సతీష్, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, మల్లా రెడ్డి, శ్రీనివాసులు, కల్పన, శ్యామల గౌరీ, గోపి, వీరోజు రాజు, రాజవర్ధన్ రెడ్డి, జ్యోతి, అంజన్ కుమార్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మోటివేషన్ స్పీకర్

## పంటలు ఎండిపోతున్న పట్టించుకోరా

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం**

**నవాబ్ పేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మండలంలోని కాకర్లపహాడ్ గ్రామ రైతులు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామం పరిధిలో ఉన్న వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ గత వారం రోజులుగా చెడిపోయి ఉండటంతో పంటలకు నీరు అందక రైతులు అల్లాడిపోతున్నారు. జూనియర్ లైన్మెన్ నిర్లక్ష్యంతో బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం, ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు కోసం స్థానిక జూనియర్ లైన్మెన్ నరసింహులుని కోరగా, సామాగ్రి కొనివ్వాలని ఆయన సూచించారు. దీంతో రైతులంతా చందాలు వేసుకొని సుమారు 800 రూపాయల ఖర్చుతో సింగిల్ పోల్ మేల్, ఫీమేల్ సెట్స్, నైలాన్ బుష్ వంటి సామాగ్రిని కొనుగోలు చేసి అధికారులకు అందజేశారు. సామాగ్రి ఇచ్చి వారం రోజులు గడుస్తున్నా, సదరు లైన్మెన్ పనులు చేయకుండా కాలయాపన చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్ల ముందే ఎండిపోతున్నాయని విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంవీడి సామాగ్రి తెచ్చి ఇచ్చినా కనికరం చూపడం లేదని గోడు వెళ్ళబోసుకుంటున్నారు.. ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు చేయించాలని, నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కాకర్లపహాడ్ గ్రామ రైతులు డిమాండ్ చేస్తున్నారు.




ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు కోసం రైతులు సామాగ్రిని కొనుగోలు చేసిన బిల్లు

## 108 అంబులెన్స్‌లో ప్రసవం

**వీపనగండ్ల ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** యాపర్ల గ్రామానికి చెందిన గర్భిణీ పురిటి నొప్పులతో బాధపడుతూ మంగళవారం అర్ధరాత్రి వీపనగండ్ల 108కు ఫోన్ చేయగా సిబ్బంది వెంటనే స్పందించి ఆమెను తీసుకొని వనపర్తి ఏరియా హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవించి నవజాతి శిశువుకు ప్రాణం పోసింది. ఈ విషయాన్ని 108 సిబ్బంది ఈఎంటి రాము డ్రైవర్ మోహిని దిన్ బుధవారం నాడు విలేకరులకు తెలిపారు వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధానంగా ఉన్న 108 అంబులెన్స్ ఎంతోమందికి సేవలు అందిస్తూ ఉన్నదని వారు తెలిపారు. రోజువారీగా అనేకమంది పేషెంట్లకు సేవలు అందించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈరోజు 108 అంబులెన్స్ లో శిశువుకు జన్మనివ్వడం జరిగిందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని వారు తెలిపారు.



వీపనగండ్ల 108 అంబులెన్స్‌లో ప్రసవించిన మహిళ

**ఉత్సవాలకు ఎమ్మెల్యే డా. చిక్కుడు**

## వంశీకృష్ణ దంపతులకు ఆహ్వానం



ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న చైర్మన్ బీరం మాధవరెడ్డి

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 11 ,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వది నం సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన స్వామి ఆలయం లో జరుగు ఉత్సవాలకు హాజరుకావాలని టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ,ఆయన సతీమణి సిబిఎం ట్రస్టు చైర్ పర్సన్ డా. చిక్కుడు అనూరాధలను హాజరు కావాలని శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ముఖ్య కార్య నిర్వాహక శాఖ అధికారి శ్రీనివాస్ రావులు కోరారు.

## సీఎంను దూషించిన వ్యక్తి అరెస్ట్

**వెల్దండ,ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని ఉమ్మడి చెదురుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గణేష్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ వీడియోలు పోస్ట్ చేయడంతో అట్టి వ్యక్తిపై కేసునమోదుచేసినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 9వ తేదిన సీఎంను ఉద్దేశిస్తూ పోస్టు చేశారని, అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి కల్వకుర్తి కోర్టు లో హాజరు పరచగా అతనికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఎవరైనా ఎదుటి వ్యక్తులను అవమానపరిచే విధంగా కాని కించపరిచే విధంగా కానీ వీడియోలను లేదా పోస్టులను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లయితే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

## అమ్మవారికి పట్టుచీరలు సమర్పణ

**వెల్దండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** దక్షి ణ కాశీగా ప్రసిద్ధిగాంచిన గుండాల శ్రీఅంబారామలిం గేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం జేపల్లి గ్రామానికి చెంది గునుగంటి మధుసూదన్‌రావు అమ్మవారికి 14 పట్టుచీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరు గత కొన్ని సంవత్సరాలుగా అమ్మవారి సేవలో విశేషంగా పాల్గొంటు ప్రతి శుక్రవారం, దేవీ నవరాత్రులు, శ్రావణమాసం, కార్తీక మాసం, విశేష పర్వదివసములకు, మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు అమ్మవారికి పట్టు చీరలు పూలమాలను సమర్పిస్తూ విశేష పూజాధికములు నిర్వహిస్తూ అమ్మవారి సేవలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ రెడ్డి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# మామిళ్లపల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుపుకోవాలి

■ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



మామిళ్ళపల్లి ఆలయంలో బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాంగణంలో మండలనాయకులు, అధికారులు, సర్పంచుల సమక్షంలో బ్రహ్మోత్స వాలపై సమీక్ష నిర్వహించారు. ఆలయ భూములపై వచ్చిన ఆదాయం, బ్రహ్మోత్సవాలు విజయ వంతం చేయడానికి మండల ప్రజలు, ఉత్సాహ కమిటీ సభ్యులు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి కొంతమంది ముందుకు రావడంతో వారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, ఉత్సవ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, మండల నాయకులు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నర సింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, ఎన్నారై అడ్వైజర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, సర్పంచులు మొకురాల మోహన్‌గౌడ్, దాసర్లపల్లి సర్పంచ్ బోధన పల్లి రమేష్ రెడ్డి, ఉప్పునుంతల సర్పంచు చింతగాళ్ళ శ్రీనివాసులు, కంసానిపల్లితండా సర్పంచ్ వాల్యానాయక్, మాజీసర్పంచులు అనంత ఇంద్రసేనారెడ్డి, కంసానిపల్లి మాజీ సర్పంచ్, సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీ నారాయణ, కాల్వ గోవర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు గంగుల నరసింహారెడ్డి, మేడసాని విజేందర్ రెడ్డి, దేవాలయం సిబ్బంది నాగ రాజ్, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు, మాజీ డైరెక్టర్లు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురువులకు ఘన సన్మానం



గురువులను సన్మానిస్తున్న దృశ్యం

**నవాబుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** చదువు చెప్పిన గురువులే బాధ్యతగా చదువుకోవడానికి వచ్చిన విద్యార్థిని చేరదీసి, విద్యార్థిని ప్రయోజకుడ్ని చేసి ఉపాధ్యాయులకు సంతానం లేకున్నా చేరదీసిన విద్యార్థి యాదయ్య వారి తల్లిదండ్రులతో సమానమైన గురుదంపతుల 50వ వివాహ వార్షికోత్సవాన్ని ఆదంపతుల కుటుంబ సభ్యులతో కలిసి దత్తపుత్రుడు ఘనంగా నిర్వహించి అందరి హృదయాలను ఆకట్టుకున్నాడు. నవాబుపేట మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా సమర్థవంతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఎస్. సరస్వతి, బి.అనంతకృష్ణ దంపతులు విద్యాసేవతో పాటు ఆధ్యాత్మిక సేవలోనూ ప్రత్యేక గుర్తింపు పొందారు. సంతానం లేని ఈ దంపతులు చిన్నతనంలో ట్యూషన్‌కు వచ్చిన కె. యాదయ్యను తమతోపాటు ఇంట్లో ఉంచుకొని విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత చదువులు చదివించారు. అనంతరం గాయత్రి అనే యువతితో వివాహం జరిపించారు. యాదయ్య, గాయత్రి దంపతులకు ఒక పాప, ఒక బాబు జన్మించారు. యాదయ్యను తమ కన్నకొడుకులా చూసుకుంటూ ఇల్లు, భూమి తదితర సౌకర్యాలను కల్పించారు. వారి అపారమైన ప్రేమకు కృతజ్ఞతగా బుధవారం వారి 50వ స్వర్ణ వివాహ మహోత్సవంను యాదయ్య ఉపాధ్యాయ దంపతుల కుటుంబాల సభ్యులతో కలిసిఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉపాధ్యాయ దంపతుల సహచర విశ్రాంత ఉపాధ్యాయులు, బంధుమిత్రులతో పాటు పూర్వ విద్యార్థులు, మండల ప్రముఖులు పాల్గొని గురుదంపతులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ఈ వేడుక గురు-శిష్య బంధానికి ప్రతీకగా నిలిచింది. గురువు దైవసమానం" అనే నానుడికి జీవం పోసిన ఈ సంఘటన స్థానికుల ప్రశంసలను అందుకుంది. ఈ కార్యక్రమంలో మండల ప్రముఖులతో పాటు నవాబుపేట మండల పత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో నూతన సర్పంచ్‌లు



ఉప్పునుంతల పలకపల్లి మార్గంలో ఉన్న ముళ్ళ కంచెను జెసిబితో తొలగిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి11ప్రభాతవార్త:** గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారుల పాలనలో పేరుకు పోయిన చెత్తాచెదారం, ముళ్ల కంచెను ఇటీవల గెలుపొందిన నూతన సర్పంచులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు ప్రారంభించారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో ఇళ్ల మధ్య, డ్రైనేజీ లు, ముళ్ల కంచెలు పెరిగి విషపు పురుగుల బెడద పెరిగి ప్రజలు లబోదిబోమంటున్న పట్టించు కున్న పాపాన పోలేదు. మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసు లు నెల రోజుల నుంచి ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. దీంతో కాలనీలో పేరుకు పోయిన ముళ్ళ కంచ, చెత్త చెందారని తొలగిస్తున్నారు. బుధవారం పలకపల్లి మార్గంలో జెసిబి యంత్రంతో ముళ్ళకంచెను, చెత్త చెదారా తొలగించారు. ప్రత్యేక అధికారులు గ్రామంలో పారిశుధ్య పట్ల ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**నవాబ్‌పేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** నవాబుపేట మండల కేంద్రంలో ఉన్న పెద్ద చెరువు వెన కాల ఉన్న దాదాపు 200 ఎకరాల భూమి సాగు కొరకై రోడ్డు లేక గత 35 సంవత్సరాలుగా సమస్యాత్మకంగా ఉన్న రైతులకు రోడ్డుమార్గం ఎట్టకేలకు సయోధ్యకు వచ్చింది. గ్రామ పెద్దలతో ప్రజాప్రతినిధులతో ప్రైవేట్ కేసులతో కోర్టు కేసులతో, పోలీసు కేసులతో ఎంక్వయిరీ కమిషన్ పేరుతో ఇబ్బందులు పడుతూ వచ్చిన రైతులు ఇరు వర్గాలతో మండల ప్రజా ప్రతినిధులు సర్పంచ్ గీతారాణి సుధాకర్, జెకె టెస్ట్ డైరెక్టర్ నరసింహ చారి, డిప్యూటీ సర్పంచ్ అజార్ అలీ, గ్రామ పెద్దలు ఇరువర్గాల రైతులతో సాయోధ్య కుదిర్చి మాట్లాడి సమస్యను బుధవారం పరిష్కరించడం జరిగింది. రైతులకు అనుగుణంగా అందరి 25 మంది రైతుల ఆమోదంతో మట్టి రోడ్డు వేయించడం జరిగింది. అలాగే శ్రీశ్రీశ్రీ వీరహనుమాన్ దేవాలయానికి కూడా రోడ్డు వేయడం జరుగుతుంది. పనులు కూడా మొదలుపెట్టామని అందుకు పుట్టి ఆంజనేయులు కుటుంబం 1 ఒక లక్ష రూపాయలు ఖర్చు చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## అక్రమ మద్యం పట్టివేత



**నారాయణపేట, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని సుభాష్ రోడ్డులో అనది కారిక మద్యం అమ్మకాలపై ప్రత్యేక దాడులు నిర్వహించబడ్డాయి. ఈ దాడులు పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించగా, అక్రమంగా నిల్వ చేసి విక్రయిస్తున్న మద్యం పట్టుబడింది. దాడుల సమయంలో 22 లీటర్ల బీరు, 5.5 లీటర్ల మద్యం కలిపి మొత్తం 27.5 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోబడింది. మొత్తం 63 మద్యం సీసాలను అధికారులు జప్తు చేశారు. స్వాధీనం చేసిన మద్యం విలువ సుమారు రూ. 11,500/ వరకు ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి రెండుకేసులు నమోదు చేయబడినవి. నిందితుల వివరాలపై విచారణ కొనసాగు తున్నది. అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

నారాయణపేట జిల్లాలో

# 72.87 శాతం పోలింగ్ నమోదు



ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు



ఓటు వేసేందుకు వృద్ధురాలికి సహాయం చేస్తున్న పోలీసు

**నారాయణ పేట, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 72.87 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 91,754 మంది ఓటర్లలో 66,859 మంది తమ ఓటును వినియోగించారు. మున్సిపాలిటీ వారీగా చూస్తే మద్దూర్‌లో అత్యధికంగా 79 శాతం పోలింగ్ నమోదైంది. కోస్గిలో74.83 శాతం, నారాయణపేటలో 74.18 శాతం పోలింగ్ నమోదయ్యింది. మక్తల్‌లో తక్కువగా 65.83 శాతం పోలింగ్ నమోదైంది జిల్లా వ్యాప్తంగా మహిళా ఓటర్ల స్పందన గణనీయంగా కనిపించింది. పురుషుల కంటే మహిళలు స్వల్పంగా అధిక సంఖ్యలో ఓటు వేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగాయని అధికారులు తెలిపారు. ఎలాంటి పెద్దగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు నారాయణపేట మున్సిపాలిటీలో సాయంత్రం 5 గంటల వరకు 74.18 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 35,460 ఓటర్లలో 26,304 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుష ఓటర్లు 75.09శాతం, మహిళా ఓటర్లు 73.32 శాతం మేర పోలింగ్ నమోదైంది. మొత్తం 24వార్డులు, 56 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగింది. ఉదయం నుంచి ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా అధికారులు కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 10వ వార్డులో అత్యధికంగా 81.29 పోలింగ్ నమోదు కాగా, 7వ వార్డులో అత్యల్పంగా 62.34 పోలింగ్ నమోదైంది. 15వ, 2వ వార్డుల్లో కూడా 80 శాతం పైగా పోలింగ్ నమోదైంది.

## పోలింగ్ సరళి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



బందోబస్తును పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ

**నారాయణపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పోలీసు అధికారులకు ఆదేశాలు పేట జిల్లా పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు పేట, మక్తల్, కోస్గి, మద్దూర్ నాలుగు మున్సిపాలిటీలలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ డా. వినీత్ ఐపీఎస్ తెలిపారు. బుధవారం మక్తల్‌లోని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల, గార్లపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు అలాగే నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్‌పిహెచ్‌ఎస్ గర్ల్స్ హై స్కూల్ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి ఎన్నికల సరళి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా శాంతియుత వాతా వరణంలో ఎన్నికలు కొనసాగేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోకున్నారు. పోలీసు అధికారులకు సూచించారు సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్ విధానాన్ని సక్రమంగా అమలు చేయాలని తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్‌లో ఉండాలని, శాంతి భద్రతలను కాపాడటంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, సీఐలు శివశంకర్, రవిబాబు, రామ్ లాల్, ఎస్ఐలు నరేష్, వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి రెడ్డి, బిజు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత మున్సిపల్ ఎన్నికల్లో 83.58 పోలింగ్ నమోదు



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సునీత రెడ్డి



మున్సిపల్ కేంద్రంలోని 102 ఏండ్ల వృద్ధురాలు ఓటు వినియోగించుకున్న దృశ్యం

**అమరచింత ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** అమరచింత మున్సి పాలిటీలో జరిగిన ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి. అమరచింత మున్సిపాలిటీలో మొత్తం ఓటర్లు 9124 ఉండగా మున్సి పాలిటీలో పది వార్డులకు 18 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మున్సిపల్ ప్రజలు ఓటును విని యోగించుకోవడానికి ఉద యం నుండి పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరారు. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటును వినియో గించుకోవడానికి అమర చింత పట్టణానికి చెందిన జహీరా బి 102 వృద్ధురాలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల దగ్గర స్థానిక ఎస్సై, స్వాతి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బంధవస్తు ఏర్పాటు చేశారు. వనపర్తి జిల్లా ఎస్పీ సునీతరెడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్దఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఓటర్లను కోరారు. అలాగే ఉదయం నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఎన్నికలలో 83. 58 శాతం పోలింగ్ నమోదయ్యాయి ఎన్నికల అధికారులుతెలిపారు. జిల్లా ఎస్పీ సునీతరెడ్డి ఎన్నికలకౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని అన్నారు.

## కల్వకుర్తి పట్టణంలో ఎన్నికల తీరును పరిశీలించిన ఎస్పీ



పోలింగ్ బూతులను పరిశీలిస్తున్న ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు శాంతియుతంగా ఓటును వేయాలని, పోలీసులకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్పష్టం చేశారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని 7 వార్డులో మున్సిపల్ ఎన్నికల కేంద్రాన్ని ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ 7,16,17,18 వ వార్డులలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన ప్రధానమైన ఓటు హక్కు 18 ఏళ్లకే మనకు వర్తిస్తుందని, ఇలాంటి శక్తివంతమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయని ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, మనమందరం కలిసి పనిచేయాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల ఫలితాలు వచ్చాక విజయోత్సవ ర్యాలీల పేరిటప్రజలకు ఇబ్బందులు సృష్టించవద్దని ఎస్పీ వెల్లడించారు.

## భూత్పూర్‌లో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

-పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ



పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి



అమిస్తాపూర్ పోలింగ్ కేంద్రం వద్ద అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ

**భూత్పూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి బుధవారం జరిగిన భూత్పూర్ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎన్నికలు జరుగుతున్న భూత్పూర్ మున్సిపాలిటీలోని 9వవార్డు పోలింగ్ కేంద్రం జెడ్పీహెచ్‌ఎస్‌ను సందర్శించి ఎన్నికల సరళిని ఇక్కడి అధికారులను కలెక్టర్ విజయేంద్ర బోయి అడిగి తెల్సుకున్నారు. పదోవార్డులోని ఉర్దూమీడియం కమ్యూనిటీ హాల్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ హాల్‌లో కొనసాగుతున్న పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ సమీక్షించారు. అమిస్తాపూర్‌లోని ఆరోవార్డు, ఐదోవార్డులల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ విజయేంద్ర బోయి సందర్శించి ఎన్నికల ప్రక్రియ, సరళిని పరిశీలించారు. కలెక్టర్ వెంట భూత్పూర్ తహసిల్దార్ కిషన్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ పిచంద్రశేఖర్‌రావు ఇతర అధికారులు ఉన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో నిర్వ హించిన ఎన్నికల సందర్భంగా భూత్పూర్‌పోలీసులు చేపట్టిన బందో చర్యల్ని జిల్లా ఎస్పీ జానకి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్‌పోలీస్ సీఐ రామకృష్ణ, ఎస్సై చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి



ఓటు హక్కు వినియోగించుకుంటున్న మాజీ మంత్రి

**వనపర్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా, స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా జరగాలని మాజీ మంత్రి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 23వార్డు బూత్ నం 1 లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలింగ్ ప్రక్రియ, కౌంటింగ్ ప్రక్రియ నిస్పక్షపాతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఎన్నికల ఫలితాలను తారుమారు చేసిన సంఘటనలు మన కళ్ళముందు జరిగాయి. ఉదా హరణకు సోలీపూర్, సవాయి గూడెంలో జరిగింది .ప్రజల అభీష్టం అనేది ప్రలోభాలకు అతీతంగా నిర్భయంగా, నిస్పాక్షికంగా వెల్లడి కావాలన్నది ఎన్నికల నియమావళి యొక్క ఉద్దేశం అది నెరవేరాలన్నది మా డిమాండ్ అని నిరంజన్ రెడ్డి అన్నారు.

## ఆత్మకూరులో 77.36 శాతం పోలింగ్

**ఆత్మకూర్ ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో బుధవారం జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి 77.36 పోలింగ్ నమోదైనట్లుగా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ వెల్లడించారు. పట్టణంలోని 10 వార్డులకు గాను 20పోలింగ్ కేంద్రాల్లో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో మొత్తం ఓట్లు 11,579 ఓట్లకు గాను పురుషులు 4539 మరియు పిల్లలు 4419మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లుగా విలేకరులకు తెలిపారు. పట్టణంలో బుధవారం జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు పోలీసులకు మున్సిపల్ కమిషనర్ శశిధర్ కృతజ్ఞతలు తెలిపారు.

## భూత్పూర్‌లో 84.58 శాతం పోలింగ్

**భూత్పూర్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** బుధవారం జరిగిన భూత్పూర్ మున్సిపాలిటీల రెండో సాధారణ ఎన్నికల పోలింగ్‌లో మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పదివార్డులలో 84.58శాతం పోలింగ్ జరిగింది. పదివార్డులలో 20పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో మొత్తం 12వేల 64మంది ఓటర్లుండగా, ఇందులో పురుషులు 5975కాగా, 6089 మహిళలు. ఓటింగ్ సరళి, ఓటింగ్‌శాతం ప్రతీ రెండు గంటల వివరాలను పరిశీలిస్తే ఉదయం తొమ్మిది గంటల వరకు 1558 ఓట్లతో 12.91 శాతం, పదకొండు గంటల వరకు 4635 ఓట్లతో 38.42 శాతం, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 7328 ఓట్లతో 60.74 శాతం, మధ్యాహ్నం మూడు గంటల వరకు 8883ఓట్లతో 73.63శాతం, సాయంత్రం ఐదు గంటల వరకు 10వేల 204ఓట్లలో 84.58 శాతం ఓట్లు పోలయ్యాయి. భూత్పూర్ మున్సిపాలిటీలో మొత్తం పది వార్డులలో 12064ఓట్లకుగాను 10204ఓట్లు పోలయ్యాయి. మొత్తం భూత్పూర్ మున్సిపాలిటీ బుధవారం జరిగిన ఎన్నికల్లో 84.58 శాతం ఓటింగ్ జరిగినట్లు భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ పి చంద్రశేఖర్‌రావు తెలిపారు.

## నేతలంతా పోటీల్లో..

## వినోద్ కుమార్ ప్రచారంలో

◆ రెబెల్స్‌ను బుజ్జగిస్తూ ఓటర్లను వేడుకుంటూ..

◆ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కీ రోల్



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ (ఫైల్)

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11, ప్రభాత వార్త:** మహబూబ్‌గర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ కిరోల్ నిర్వహించారని చెప్పవచ్చు. అధిష్టానం నిర్ణయం మేరకు కార్పొరేటర్‌గా తాను ఎక్కడ పోటీలో లేకపోవడంతో కార్పొరేషన్ ఎన్నికలబాధ్యతలో ప్రముఖ పాత్ర పోషించారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లో కీలక నేతలు అయిన మారేపల్లి సురేందర్‌రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ ఖాద్రి, ఎంపీ వెంకటేష్, గోపాల్‌యాదవ్‌తో పాటు ఇతర పార్టీ ప్రముఖులు పోటీలో ఉన్నారు. దీంతో వినోద్‌కుమార్ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రతి సందర్భంలోనూ పార్టీ వ్యవహారాల్లో ప్రచారంలో ముందు ఉంటూ వచ్చారు. టికెట్ల కేటాయింపు దగ్గర నుంచి ఎన్నికల పోలింగ్ వరకు అడుగడుగున తనదైన శైలిలో పార్టీ కోసం శ్రమించారు. టికెట్టు రాని వారిని బుజ్జగిస్తూ, టికెట్టు పొందిన వారికి ప్రచారంలో అడుగులో అడుగు వేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులోప్రధాన పాత్ర పోషించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ తొలిసారి కార్పొరేషన్‌గా ఏర్పడిన మహబూబ్‌నగర్‌లోకాంగ్రెస్ జెండాఎగరవేయడం ఖాయం అని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే యెన్నం ఆశయాలకు అనుగుణంగా మహబూబ్‌నగర్ కార్పొరేషన్ను రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా నిలిపేందుకు శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న యువత



మద్దూరు మున్సిపాలిటీలో ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు

**మద్దూరు, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలోని 1వ వార్డు పరిధిలో ఉన్న బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో యువకులు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రానికి తరలివచ్చిన యువత ప్రజాస్వామ్య బాధ్యతను చైతన్యంగా నిర్వర్తించారు. ఓటు వేస్తున్న యువ ఓటర్లు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఓటు హక్కు ప్రతి పౌరుడి అమూల్యమైన హక్కు అనిపేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ సిబ్బంది పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ కొనసాగింది.

## ఓటర్ మహాశయులకు ధన్యవాదాలు

జనసేన నాయకుడు మణికంఠ గౌడ్



ధన్యవాదాలు తెలుపుతున్న జనసేన నాయకుడు మణికంఠగౌడ్

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపాలిటీ జనసేన పార్టీ పోలింగ్ బూత్ ఏజెంట్లు, ఎలక్షన్ ఏజెంట్లు, పోటీ చేసిన జనసేన పార్టీ 2వ వార్డ్ అభ్యర్థి నియోజకవర్గ ఇన్చార్జ్ మణికంఠగౌడ్ పోలింగ్ సమయం ముగిసిన తర్వాత స్నేహితులకు ఓటర్ మహాశయులకు జనసేన నాయకుడు మణికంఠగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## కొనసాగుతున్న మునప్ప జాతర

**భూత్పూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలో వెలసిన మహిమాన్విత ముని రంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గడిచిన వారంరోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. జాతర భక్తులలో ఆధ్యాత్మిక భావనను పెంపొందించేందుకు జాతర అనునిత్యం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి జాతర సాంస్కృతిక కార్య క్రమాల ఇంచార్జీ బోరింగ్ నర్సింహులు ప్రధాన పాత్రధారిగా ప్రద ర్శించిన శ్రీకృష్ణరాయబారం పడకసీను ప్రధాన ఘట్టంలో బోరింగ్ దుర్యోధనుడిగా అద్భుతంగా ప్రదర్శించి అందరి మన్నల్ని పొందారు. బ్రహ్మోత్సవాలనుదేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్, మాజీ ఎమ్మెల్యేఆలతో పాటు పలువురు రాజకీయ నాయకులు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనవాయితీగా ఏటాజాతర భక్తులకు అన్నదానాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి మురళీధర్‌గౌడ్ ఆయన సతీమణి భవాని దంపతులు నిర్వహిస్తూ వస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నవారిలో ఆలయ నూతన కమిటీ చైర్మన్ లిక్కి నవీన్‌గౌడ్, మున్సిపల్‌మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, టి మరళీధర్‌గౌడ్ ఇతర నాయకులున్నారు.

## పోలింగ్ సరళి పరిశీలన

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ కార్పొరేషన్, దేవరకద్ర మున్సిపాలిటీ, భూత్పూర్ మున్సిపాలిటీలలో పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఉదయం తొలుదేవరకద్ర మున్సిపాలిటీ జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన 5పోలింగ్ స్టేషన్లను, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఆరు పోలింగ్ స్టేషన్‌లను , మీనుగోనిపల్లిలో గల పోలింగ్ స్టేషన్ లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి , కమిషనర్ నరేష్ బాబుతో కలిసి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎక్కడ కూడా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో పోలీసు వారికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే మహబూబ్ నగర్ కార్పొరేషన్ లో జిల్లా పరిషత్ హైస్కూల్ గాంధీ రోడ్, కుమ్మరివాడి, వీరన్నపేటలో గల పోలింగ్‌స్టేషన్లను స్థానిక తహసిల్దార్ ఘన్సీ రామ్, గిర్దవార్ సుదర్శన్‌రెడ్డితో పాటుపోలింగ్ పరిశీలించడం అధికారులకు పోలింగ్ సిబ్బందికి తగు సూచనలు అందజేశారు. వృద్ధులకు వీల్ చైర్ ద్వారా తీసుకెళ్లే విధంగామున్సిపల్ సిబ్బందికి తగు జాగ్రత్త తో వ్యవహరించాలని చెప్పడంజరిగినది. భూత్పూర్‌లోని మున్సిపల్ పరిధిలో గల నర్సింగాపూర్ పాఠశాలపోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. మహబూబ్‌నగర్ ఉర్దూ పాఠశాల, ఎంవిఎస్ డిగ్రీకాలేజ్, ఏఆర్ టాలెంట్ పాఠశాల, సత్యసాయి విద్యాలయం, గాంధీరోడ్ పాఠశాలలోగల పోలింగ్ స్టేషన్లను సందర్శించారు.

## భారత్ విద్యాన్ కేతన్ 25వ వార్షికోత్సవ వేడుకలు



సాంస్కృతిక కార్యక్రమాలు




వేదికపై జబర్దస్త్ ఆర్టిస్టులు

**ధన్వాడ, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని ప్రవేట్ పాఠశాల భారత్ విద్యాన్ కేతన్ పాఠశాల 25వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా ప్రత్యేకంగా జబర్దస్త్ కామెడీ యాక్టర్లు నూకరాజు, అప్పారావు, వినోదిని షోతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ నృత్యాలు, పాటలు, నాటికలు, వినోదాత్మక ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. జబర్దస్త్ కామెడీ ప్రదర్శనలు జనని కడుపుబ్బా నవ్వించాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులు, పాఠశాలయాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు హాజరైవిద్యార్థులను అభినందించారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైన వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలిచిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకొని విజయవంతంగా ముగిసింది.

## కలెక్టర్ డ్రైవర్ ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న కలెక్టర్ డ్రైవర్ సుదర్శన్ (ఫైల్)

**నారాయణపేట, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని పళ్ళ హరిజనవాడకు చెందిన సుదర్శన్ (38) ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. సుదర్శన్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లుసమాచారం. మృతుడికి భార్య, రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. భార్య తెలిపిన వివరాల ప్రకారం సుదర్శన్ గత రెండు-మూడు సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. అనారోగ్య సమస్యను భరించలేక తీవ్ర మనోవేదనకు గురయ్యాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పై భాగంలోని ఇనుప పట్టీలకు చీరతో ఉరివేసుకున్నట్లు తెలుస్తోంది. కొంతసేపటికి తలుపు తట్టినా స్పందన లేకపోవడంతో అనుమానంవచ్చిన కుటుంబ సభ్యులు డోర్ తెరవడానికి ప్రయత్నించారు. తలుపులోపల నుంచి లాక్ అయి ఉండటంతో, మరిదిరాజు బలవంతంగా తలుపుబద్దలు కొట్టి తెరిచాడు. అప్పటికే సుదర్శన్ ఉరివేసుకున్న స్థితిలో కనిపించాడని భార్య పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహాదేవప్ప కుటుంబాన్ని ఆదుకుంటాం



మృతుని కుటుంబానికి చెక్కును అందజేస్తున్న కేంద్రమంత్రి

**మొదటి పేజీ తరువాయి భాగం..**
ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ తాను తెలుగులో మాట్లాడడం జరిగిం దని, ఈ విషయం రాష్ట్ర ప్రజలం దరికీ తెలియాలనే ఉద్దేశంతోనే అలా మాట్లాడాలని అన్నారు. తాను పార్లమెంటులో ఎరుకలి మహదేవప్ప ఆత్మహత్య సంఘటనను ప్రస్తావించిన తక్షణమే ప్రధానమంత్రి నరేంద్రమోదీ మక్తల్ వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించమని ఆదేశిం చారని తెలిపారు. మహాదేవప్ప మృతి నన్నుకలిచి వేసిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మృతుడి కుటుంబానికి బిజెపి పూర్తిగా అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. ఈ సంఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించి చట్టరీత్యా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. కేంద్ర మంత్రి కిషనరెడ్డి వెంబడి బీజేపీ రాష్ట్రనాయకులు నాగురావు నామాజీ, కొండయ్య, రతంగు పాండురెడ్డి, స్థానికనాయకులు బలరాంరెడ్డి, జయానందన్‌రెడ్డి, చిట్యాలలక్ష్మణ్, బ్యాటరీరాజు, బిజెపి ముఖ్య నాయకులు ఉన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్
- పోలింగ్ కేంద్రాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించిన ఎస్పీ



పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తున్న ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ క్రైమ్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి అప్రమత్తంగా ఉండాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీ బ్రిలియంట్ స్కూల్, ఠాగూర్ స్కూల్, గాంధీ రోడ్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, సిబ్బంది విధులు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, క్యూలైన్ నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలనిఅక్కడి అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని తెలిపారు. సీఐలు, డీఎస్పీల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్సులు, స్పెషల్ స్ట్రైకింగ్‌ఫోర్సులు విధులు నిర్వర్తిస్తూ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నాయని పేర్కొన్నారు. అదనంగా రూట్ మొబైల్ బృందాలునిరంతరం పెట్రోలింగ్‌నిర్వహిస్తూ శాంతి భద్రతలను కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నాయని వివరించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యే వరకు పోలీసులు పూర్తి అప్రమత్తంగా ఉంటారని తెలిపారు.

## సర్వీస్ తీసుకొని పట్టించుకోకపోవడం దారుణం

- డిటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు హైమావతి
- 300 మంది ఉపాధ్యాయుల నిరసన
- రెమ్యునరేషన్ తీసుకోకుండా ఇంటిదారి పట్టిన టీచర్లు



నిరసన తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

**నారాయణ పేట, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికలలో సర్వీస్‌తీసుకుని శ్రమకు తగ్గ విలువ ఇవ్వకపోవడం దారుణమని టిటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు హైమావతి అన్నారు. ఓపిఓలకు వేరే జిల్లాలలో రూ. 1300 రెమ్యూనరేషన్ ఇస్తే నారాయణపేట జిల్లాలో మాత్రం రూ. 800 రెమ్యూనరేషన్ ఇవ్వడంతో 300 మంది ఉపాధ్యాయులతో ఎర్రగుట్ట గురుకుల పాఠశాల దగ్గర నిరసన చేపట్టారు. ఆమె మాట్లాడుతూ భోజనం ఛార్జీలు కట్ చేసి మిగతా డబ్బులు ఇస్తున్నట్లు అధికారులు చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వేరే జిల్లాలలో ఉపాధ్యాయులు భోజనం చేయలేదా అని ప్రశ్నించారు. విధులకు హాజరయ్యేందుకు అరకొర వసతులతో ఇబ్బంది పడినట్లు తెలిపారు. అర్ధరాత్రి వరకు డ్యూటీలో ఉన్న మాకు సెలవు ఉందా లేక రేపు స్కూల్‌కి వెళ్ళాలా అనే విషయం పట్ల కూడా క్లారిటీ లేదనిఅన్నారు. నారాయణపేట జిల్లాలో ఎన్నికలు సజావుగా జరగడంలో ఉపాధ్యాయుల పాత్ర ఉందని అన్నారు. మా సమస్యల పట్ల జిల్లా అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. బ్యాలెట్ బాక్సులుతీసుకున్న తర్వాత ఉపాధ్యాయులను పట్టించుకో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేరే జిల్లాలో ఇచ్చినమాదిరిగానే ఓపిఓలకు రెమ్యూనరేషన్ ఇచ్చిఉపాధ్యాయులకు న్యాయంచేయాలని ఉన్నత అధికారులను కోరారు. రెమ్యూనరేషన్ తీసుకోకుండానే టీచర్లు ఇంటి దారి పట్టారు.

## వెబ్ కాస్టింగ్ పరిశీలన

**అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేసిన ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయిని దేవి, కలెక్టర్ విజయేంద్ర బోయి**



వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పరిశీలిస్తున్న అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేసిన ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయిని దేవి, కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ ద్వారా రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా మహబూబ్ నగర్ కార్పొరేషన్, దేవరకద్ర, భూత్పూర్ మున్సిపాలిటీ కి జరిగిన పోలింగ్ ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి తో కలిసి పరిశీలించారు. ఉదయం నుండి మహబూబ్‌నగర్ కార్పొ రేషన్, దేవరకద్ర మున్సిపాలిటీ, భూత్పూర్ మున్సిపాలిటీలలో పలు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ విజయేందిరబోయి, సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి, ఐ.ఏ.ఎస్‌లు సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## సూచనలు చేస్తూ.. కేంద్రాలను పర్యవేక్షిస్తూ

**మొదటి పేజీ తరువాయి భాగం..**
పాఠశాల, ఏనుగొండ, డివిజన్ నెంబర్ 22 ప్రతిభా జూనియర్ కాలేజీ, పద్మావతి కాలనీ. డివిజన్ నెంబర్ 46, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, న్యూ టౌన్ (మహిళా మోడల్ పోలింగ్ స్టేషన్), డివిజన్ నెంబర్ 60 ప్రభుత్వ బేసిక్ ప్రాక్టిసింగ్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, దేవరకద్ర మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్ 11లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, వార్డ్ నెంబర్ 07 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వార్డ్ నెంబర్ 01, 02లో ప్రాథమిక పాఠశాల చౌదర్ పల్లిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.



పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి



భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ అధికారులకు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

**మొదటి పేజీ తరువాయి భాగం..**
జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అక్కడ మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేయాలని, 24 గంటల నిఘా, సీసీ కెమెరా పర్యవేక్షణ, నియమిత బందోబస్తు కొనసాగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసినప్పటికీ ఓట్ల లెక్కింపు కార్యక్రమం పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోనే ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ చర్యలు, గందరగోళాలు లేదా సంఘ విద్రోహ కార్యకలాపాలకు తావివ్వబోమని హెచ్చరించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎన్నికల ప్రక్రియలో సహకరించినందుకు జిల్లా పోలీసు శాఖ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.



ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు







కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఎస్పీ జానకి

## ఓటు మన హక్కు వేయడం మన బాధ్యత



ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు



తొలిసారి ఓటుహక్కును వినియోగించుకున్న ఆనందంలో ..



ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధురాలు





ఓటు వేసేందుకు వీల్‌ఛైర్‌లో వెళ్తున్న దృశ్యం

## ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ

**మొదటి పేజీ తరువాయి భాగం..**
డిగ్రీకళాశాలలో, అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ హాల్స్‌ను ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూములలో వార్డులు, పోలింగ్ బూతుల వారీగా నిర్దేశిత క్రమ సంఖ్యలో బ్యాలెట్ బాక్స్‌లను అమర్చాలని అక్కడి అధికారులకు సూచించారు. కౌంటింగ్ హాల్స్ లో అవసరమైన టేబుల్స్ ఏర్పాటు చేయడమే కాక ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా లెక్కింపు ప్రక్రియను జాగ్రత్తగా చేపట్టాలని ఆదేశించారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేసేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడమే కాక సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ అదనపు పోలీస్ బలగాలను నియమించామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ పర్యటనలో అదనపు ఎస్పి శంకర్, డిఎస్పి మొగిలయ్య, ఆయా మున్సిపాలిటీల ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలవరకే రాజకీయం

**మొదటి పేజీ తరువాయి భాగం..**
ఈ రోజు వరకు మాత్రమే ఉంటాయని, రేపటి నుండి అందరం అన్నదమ్ముల్లా, ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి మెలిసి ఉండాలని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో ఎటువంటి ఉద్రిక్తతలు, ఘర్షణలకు చోటు ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఓటుహక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని పేర్కొంటూ, ప్రజాస్వామ్యాన్ని బలపర్చే ఈ పవిత్రమైన హక్కును ప్రతి ఓటరు బాధ్యతగా భావించి తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లునర్సింహారెడ్డి, 22వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ప్రవీణ, నాయకులు రఘురామిరెడ్డి, రామేశ్వర్ రెడ్డి, రమేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం డబ్బులతో పాటు చీరలు, వెండి పంపిణీ..?

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు పెద్ద ఎత్తున తైలాలు ప్రకటించారు. ఎన్నికలు అనగానే మద్యం, డబ్బులు పంపిణీ సహజంగానే జరుగుతూ వస్తూ ఉంటున్నది. మహబూబ్‌నగర్‌లో అభ్యర్థులు ఒక అడుగు ముందుకేసి మహిళలకు చీరలు, వెండి పంపిణీ చేసి ఓటర్లను తమ దారిలోకి మళ్లించుకున్నారు. భూత్పూర్ మున్సిపాలిటీలో అధికార పార్టీ అభ్యర్థి ఓ వార్డులోఓటుకు రూపాయలు ఐదువేలు పంపిణీ చేసినట్లు పెద్ద ఎత్తున ప్రచారంసాగింది. ఒకటే మున్సిపాలిటీలో ఒక వార్డులో ఎక్కువ డబ్బులు ఇచ్చారు. మా వార్డులోఎందుకు ఇవ్వరు అని స్థానికంగా మహిళలు చర్చించు కున్నారు. అయితే ప్రతి అభ్యర్థి ఎవరు స్థాయిలో వారురూపాయలు వెయ్యి నుంచి 2 నుంచి 3వేలు ఓటుకు పంపిణీ చేసినట్లు సమాచారం.